05ATP27_05ATP27.qxd 15-12-2023 PM 11:11 Page 1



## బాబు వస్తేనే భవిష్యత్తుకు గ్యారెంటీ

### - రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల

అగళి, డిసెంబర్ 15 ప్రభాతవార్త



భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రజలకు వివరిస్తున్న దృశ్యం

మాజీ ముఖ్య మంత్రి తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మరొక్కసారి అధికారంలోకి వస్తేనే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అందుకే బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పేరిట చంద్రబాబు ప్రకటించిన హామీలను రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మడకశిర ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి కరపత్రాల ద్వారా మ ండలంలో ఇంటింటికీ వెళ్లి వివరించారు. తల్లి దీవెన పేరిట ఒక్కొ విద్యార్థికి 15వేల ప్రకారం ఎంత మంది ఉంటే అంతమందికి డబ్బులు వస్తాయని, మ హిళలకు జిల్లాలో ఉచిత ఆర్టిసి బస్సు ప్రయాణం, మూడు గ్యాస్ సిలెండర్ ఫ్రీ, రైతుకు 20వేల పెట్టుబడి సాయం, నిరుద్యోగులకు రూ.3వేలు నిరుద్యోగ భృతి, గృహ లక్ష్మి పథకం కింద ఒక్కొ మహిళకు నెలకు 1500 ప్రకారం ఇంటిలో ఎంత మంది ఉంటే అంతమందికి పంపిణీ చేస్తారని తెలిపారు. ఈగ్యారెంటీలతోపాటు సంక్రాంతికానుక, రంజాన్‌తోఫా, చంద్రన్న పెళ్లికానుక, పెన్షన్ల పంపిణీ, నష్ట పరిహారాలు, భీమా అలాంటివి కూడా ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని, అటు అభివృద్ధి, సంక్షమ్రాన్ని చంద్రబాబు పరుగులు పెట్టిస్తారన,ఇ ధ్వంసంతో మొదలైన జగన్ పాలన రాష్ట్రం మొత్తం పాలనా వైఫల్యం జరిగిందని, అన్ని వ్యవస్థలు ధ్వంసం అయ్యాయని, ఒక్క ప్రనాజెక్టును కూడా కట్టలేని దుస్థితి రాష్ట్రంలోఉందని రోడ్లు అధ్వానంగాఉన్నాయని, అందుకే చంద్రబాబునాయుడును మరోసారి ఆశీర్వదిస్తే మీ భశిష్యత్తుకు చంద్రబాబునాయుడు గ్యారెంటీ అని దలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్‌కుమారస్వామి, జడ్పిటిసి ఉమేష్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు శ్రీనివాస్, ముకుందప్ప, మాజీ తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి రాజన్న, ఏటిఎంకరియన్న, మాజీ డీలర్ బసవరాజు, గ్యాస్ కరియన్న, శివనాగప్ప, తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు కల్లప్ప, శీనప్ప, సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, హనుమంతరాయ, మంజు, దొక్కలపల్లి రాజు, శివన్న, కరియన్న, రంగ, సర్పంచు నరసింహమూర్తి, మాజీ ఎంపిటిసి మల్లిక, హనుమనపల్లి చంద్ర, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వంశీయాదవ్

గుంతకల్లు టౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త



బంగారు వంశీయాదవ్

వైఎస్ఆర్‌సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కసాపురం గ్రామానికి చెందిన బంగారు వంశీయాదవ్‌ను నియమించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తనను ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, తన ఎంపికకు సహకరించిన ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందుబాటులో వుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లను శత్రువులకంటే హీనంగా చూస్తున్నారు

### - అంగన్‌వాడీల ధర్నాకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంఘీభావం

అగళి, డిసెంబర్ 15 ప్రభాతవార్త



4వ రోజు ధర్నా నిర్వహిస్తున్న వారికి సంఘీభావం తెలుపుతున్న గుండుమల

తమ సమస్యల పరిష్కారం కోరుతూ తహశీల్దారు కార్యాలయం ముందు శుక్రవారం నాల్గవ రోజు అంగన్‌వాడీ టీచర్లు నిర్వహిస్తున్న ధర్నాకు మడకశిర తెలుగుదేశ ంపరాఋ్ట ఇన్‌చార్జ్ రాష్ట్ర తెలుగుదేశ ంపార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి గుండుమల మాట్లాడుతూ.. అతి తక్కువ జీతానికి ఉదయం నుంచి సాయంత్రం వరకు కష్టపడుతున్న అంగన్‌వాడీ టీచర్లు కనీస వేతనం 26వేలు కోరుతున్నారని అందులో తప్పులేదని ధరలు చూస్తే ఆకాశాన్ని అంటుతున్నాయని, వారు కుటుంబాలను పోషించే స్థితిలో లేరని అందుకే జీతాలు పెంచాలని రిటైర్డ్‌మెంట్ తర్వాత గ్రాడ్యుటీ 5 లక్షలు ఇవ్వాలని, శాశ్విత ఉద్యోగులుగా గుర్తించాలని, డిమాండ్లతో నాలుగు రోజులుగా లక్షలాది మంది బయటికి వచ్చి నిరసనలు ధర్నాలు చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని గుండుమల అన్నారు. తెలుగుదేశం పార్టీ అంగన్‌వాడీలకు అండగా ఉంటుందన్నారు.అంగన్‌వాడీ ఉద్యోగులకు ఇబ్బందులు కలిగిస్తే కోర్టు ద్వారా తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చులు పెట్టుకుని మీకు న్యాయం చేస్తుందని తెలిపారు. తప్పకుండా టిడిపి వచ్చిన వెంటనే అంగన్‌వాడీలకు అండగా ఉంటుందని సంఘీభావాన్ని, మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్‌కుమారస్వామి, జడ్పిటిసి ఉమేష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, ముకుందప్ప, మాజీ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రాజన్న, శివనాగప్ప, తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు కల్లప్ప, శీనప్ప, సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, హనుమంతరాయ, మంజు, దొక్కలపల్లి రాజు, శివన్న, మాజీ ఎంపిటిసి మల్లిక, హనుమనపల్లి చంద్ర, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాభవాని ఆలయంలో ప్రత్యేక పూజలు

### -మార్గశిర మాసం తొలి శుక్రవారం కావడంతో కిటకిటలాడిన ఆలయం

ఉరవకొండ, డిసెంబర్ 15 ప్రభాతవార్త



పట్టణంలోని వైకేపీ కార్యాలయంవద్దగల దుర్గాభవాని ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం మార్గశిర తదియ తొలి శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ప్రాతఃకాలంలో అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. సాయంత్రం భక్త బృందంచే జరిగిన కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని కుంకుమార్చనలు నిర్వహించి ఒడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ 7వ వార్షికోత్సవంలో భాగంగా శనివారం సాయంత్రం ఆలయంలో గణపతి, నవగ్రహ దుర్గా రుద్రహోమాలు జరుగుతాయని ఆలయ కమిటీ తెలిపింది.

## నేటి నుండి సమ్మెబాటలో ఎమ్మార్సీ సిబ్బంది

అమరాపురం,డిసెంబర్ 15,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో విధులు నిర్వహించే ఎంఆర్సి సిబ్బంది నేటి నుండి సమ్మెబాటకు వెళుతున్నట్లు ఎంఈఓలు రాఘవయ్య,వెంకటరమణ నాయకులకు వినతిని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్సీ లో విధులు నిర్వహించే ఎంఐఎస్‌పిఎస్ నరసింహమూర్తి, డిటిఈఓ కే.మంజునాథ్, సిఆర్‌పిలు ఓబులరాయ, మంజునాథ్, కాంతరాజు తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ఎంఆర్సి సిబ్బంది యూనియన్ ఆదేశాల మేరకు నేటి నుండి 20వ తేది వరకు పెన్ డౌన్ ద్వారా సమ్మెబాటకు వెళ్ళనున్నట్లు వారు ఎంఈఓలకు సమ్మెనోటీస్ అందజేశామనీ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఆర్సి సిబ్బంది నాయకులు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా ప్రభుత్వం నుండి జీతాలు అందలేదని, అదేవిధంగా రెగ్యులరైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

## వైభవంగా శివకోటి పుస్తక ప్రతిష్టాపనోత్సవం

### -శివకోటి రచించిన కొల్లి శివయోగిశాస్త్రికు ఘన సత్కారం

ఉరవకొండ, డిసెంబర్ 15 ప్రభాతవార్త



శివకోటి పుస్తకాలను భద్రపర్చి నంది విగ్రహాన్ని ప్రతిష్టించిన దృశ్యం

పట్టణంలోని గవిమఠ ప్రాంగణంలోగల వైరాగ్య నారదగడ్డ చెన్నబవసస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం మార్గశిర శుద్ధ తదియ శుక్రవారం శివకోటి ప్రతిష్టాపనోత్సవం భక్తి శ్రద్ధలతో కొనసాగింది. గవిమఠంలోని గవిసిద్దేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు కొల్లి శివయోగిశాస్త్రి 30 సంవత్సరాలుగా రచించిన శివకోటిను (ఒక కోటి లక్షా 18వేల సార్లు) పాదాలకట్ట మందిరంలో భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా ప్రతిష్టాపనచేసి అక్కడ నంది విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గవిమఠం ఉత్తరాధికారి డా॥కరిబసవరాజేంద్ర మహాస్వామి, పాల్తూరు విరక్తి మఠం చెన్నవీరశివాచార్య స్వామిలు ముఖ్య అతిధులుగా హాజరై కొల్లి శివయోగి శాస్త్రికు శివకోటి అనే బిరుదు ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్లి కాశీస్వామి, వినయ్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరం

### -వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన వైసీపీ నాయకులు

ఉరవకొండ, డిసెంబర్ 15 ప్రభాతవార్త



అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న వైసీపీ నాయకులు

ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ఆమరణ దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు మహనీయులని వైసీపీ నాయకులు అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక పాత బళ్లారి రోడ్డులోగల అమర జీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1901 మార్చి 16న మద్రాసు జార్జిటౌన్ అణ్ణపిల్లై వీధిలో గురవయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు పొట్టి శ్రీరాములు జన్మించారన్నారు. ఆయన ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం 1952 అక్టోబర్ 19న మద్రాసులో నిరాహార దీక్షకు పూనుకున్నారని డిసెంబర్ 15న అర్ధరాత్రి ఆయన తన ఆశయ సాధనలో ప్రాణాలను అర్పించి అమరజీవి అయ్యారని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, ఎంపీటీసీలు ఈడిగ ప్రసాద్‌గౌడ్, జి.వన్నూరుసాబ్, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, వార్డు సభ్యులు డి.శర్మస్, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, వైసీపీ నాయకులు వడ్ల సలీమ్, పామిడి జాకీర్, పచ్చి రవి, బి.మల్లికార్జున, ప్రకాష్, జోగి భీమన్న, కపత్రాళ్ల జాఫర్, బెలగల్ షమ్ము, తాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతిగృహాల్లో సమస్యలు పరిష్కరించండి

### -తహశీల్దార్ కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ ధర్నా

### -20న కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ప్రకటన


ఉరవకొండ, డిసెంబర్ 15 ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్‌తో ఏఐఎస్ఎఫ్ శుక్రవారం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రమణయ్య మాట్లాడుతూ గత డిసెంబర్ నుండి ఇప్పటివరకు విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు ఇవ్వలేదని ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లోవున్న 1.5 కోట్ల రూపాయల కాస్మొటిక్ చార్జీలను వెంటనే చెల్లించాలన్నారు. వసతిగృహాల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తామని మెనూలో పదార్థాల సంఖ్యను మాత్రం ప్రభుత్వం పెంచిందని అయితే పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు మాత్రం పెంచలేదని ఎద్దేవా చేశారు. మెస్ చార్జీ 1,400 రూపాయలు ఎంతమాత్రం సరిపోదని 1,800 రూపాయలకు పెంచాలన్నారు. హాస్టళ్ల మరమ్మతులు, మౌళిక వసతుల కల్పనకు నిధులు విడుదల చేయాలన్నారు. ఏడాదికి ఒకసారి విద్యార్థులకు ఇచ్చే ట్రంకు పెట్టెలను ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఈ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. బెడ్‌షీట్లు మాత్రమే ఇచ్చి కింద పరుచుకునే కార్పెట్లు ఇవ్వలేదని వాపోయారు. ప్రతి హాస్టల్‌లోనూ మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, దోమ తెరలను పంపిణీ చేయాలని, వార్డెన్, ట్యూటర్, సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో కదలికలేకపోతే ఈనెల 20వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ధర్నాకు ముందు పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యవర్గ సభ్యులు చందు, మంజు, మండల అధ్యక్షుడు హరుణ్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచండి..!

### -రాకెట్ల పీహెచ్‌సీ అభివృద్ధి సొసైటీ సమావేశంలో ఎంపీపీ యం.నరసింహులు

ఉరవకొండ, డిసెంబర్ 15 ప్రభాతవార్త



ఎంపీపీ యం.నరసింహులు అధ్యక్షతన జరిగిన ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశం దృశ్యం

రోగులకు మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం పెంచాలని ఎంపీపీ యం.నరసింహులు సూచించారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశంకు సొసైటీ ఛైర్మెనైన ఎంపీపీ అధ్యక్షత వహించగా గ్రామ సర్పంచ్ డి.శివమ్మ, ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ వెంకటేష్‌నాయక్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ యం.నరసింహులు మాట్లాడుతూ రోగులకు వైద్యులు పగలు రాత్రి అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ నాడు-నేడు కింద పీహెచ్‌సీల ఆధునికీకరణ, నూతన భవనాల నిర్మాణానికి కోట్లరూపాయల నిధులు ఖర్చు పెడుతున్నారన్నారు. రాకెట్ల నూతన పీహెచ్‌సీ భవన సముదాయం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డితో మాట్లాడి త్వరలోనే ప్రారంభోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద చికిత్స పరిమితిని 25 లక్షల రూపాయలకు పెంచారని రోగులను రెఫర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నహోబిళం దేవస్థానం అభివృద్ధి సొసైటీ మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, వైసీపీ నాయకులు దయ్యాల నాగరాజు, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెకు జనసేన పార్టీ మద్దతు

### -జీతాలు పెంచి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్

ఉరవకొండ, డిసెంబర్ 15 ప్రభాతవార్త



అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపిన జనసేన పార్టీ నాయకుల దృశ్యం

జీతాల పెంపు, గ్రాట్యూటీ అమలు తదితర డిమాండ్ల సాధనకైన అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెకు వ జ్రకరూరులో శుక్రవారం జనసేన పార్టీ మద్దతు తెలిపింది. స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంవద్ద ఏర్పాటైన దీక్షా శిబిరాన్నికి వెళ్లిన జనసేన పార్టీ మండల అధ్యక్షులు అచనాల కేశవ్ మాట్లాడుతూ అంగన్‌వాడీలు గొంతెమ్మ కోర్కెలు కోరడంలేదని వారికి జీతాలుపెంచి సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు రాము, నరేంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**సీపీఎం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహంవద్ద మానవహారం :** నిరవధిక సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ విగ్రహం కూడలిలో మానవహారం నిర్వహించారు. డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేశారు. అంతకు ముందు సమ్మె శిబిరాన్ని సందర్శించి ఎంఆర్‌పీఎస్ సమ్మెకు సంఘీభావం తెలిపింది. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కన్వీనర్ విరుపాక్షి, ఎంఆర్‌పీఎస్ నాయకులు బెంజిమన్, రంగమ్మ, చిన్న అంజి, యూనియన్ నాయకులు నాగమణి, మంజుల, శివశ్రీ, కృష్ణవేణి, సువర్ణమ్మ, మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల గురుకులంలో సందడిగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

### -ఆకట్టుకున్న శాంతాక్లాజ్ వేషధారణలు, క్రిస్మస్ ట్రీ, చిన్నారుల నృత్యాలు

ఉరవకొండ, డిసెంబర్ 15 ప్రభాతవార్త



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకులంలో జరిగిన ముందస్తు క్రిస్మస్ వేడుకల దృశ్యం

పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో శుక్రవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈనెల 25న క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురుకులం ప్రిన్సిపాల్ సునీత అధ్యక్షతన జరిగిన ముందస్తు వేడుకల్లో క్రీస్తు పుట్టుకను తెలియజేసే బొమ్మల కొలువు, నాటికల ప్రదర్శన, శాంతాక్లాజ్ వేషధారణలు, క్రిస్మస్ ట్రీ, చిన్నారుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా వక్తలు క్రీస్తు బోధించిన మార్గాలను, క్రిస్మస్ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. చివరగా కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జయమ్మ, లైబ్రేరియన్ కుళ్లాయమ్మ, ఉపాధ్యాయులు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## 17న ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల జాతీయ దినోత్సవం

### -అసోసియేషన్ అధ్యక్షులు కె.క్రిష్టప్ప, కార్యదర్శి ఎన్.వెంకటస్వామి

ఉరవకొండ, డిసెంబర్ 15 ప్రభాతవార్త

ఈనెల 17వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల జాతీయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు కె.క్రిష్టప్ప, కార్యదర్శి ఎన్.వెంకటస్వామి, కోశాధికారి కె.చెన్నరాయుడు తెలిపారు. శుక్రవారం వారు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ కార్యక్రమానికి ఎస్టీఓ డి.నాగేంద్రబాబు, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ కె.సుధాకర్, బజారు బ్రాంచ్ మేనేజర్ వీరేంద్రనాధ్ ముఖ్య అతిధులుగా హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా 70 సంవత్సరాలు వయసు నిండిన 24 మంది విశ్రాంత ఉద్యోగులను సన్మానించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## తాళాలు పగలగొట్టి అంగన్వాడి కేంద్రాలను తెరచిన అధికారులు

అమరాపురం,డిసెంబర్ 15,ప్రభాతవార్త:




అంగన్వాడి కేంద్రాలు తెరుస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగా మండల స్థాయి అధికారుల సమక్షంలో మూతపడ్డ అంగన్వాడి కేంద్రాలను తాళాలు పగలగొట్టి శుక్రవారం తెరిపించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలోనూ తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపిడిఓ మునిస్వామి, ఈఓఆర్‌డి నాగముని తదితరులు స్థానికంగా ఉన్న గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ కార్యదర్శులు, వెలుగు సిబ్బంది మరియు విలేజ్ కానిస్టేబుల్ సమక్షంలో అంగన్వాడి కేంద్రాలను తెలపించి విధులకు స్థానికంగా ఉన్న మహిళా సిబ్బందిని నియామకం చేపట్టారు. ముఖ్యంగా అంగన్వాడి వర్కర్లు సమ్మెకు వెళ్ళడంతో గ్రామాల్లో బాలింతలకు, గర్భవతులకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించే సమస్య తలెత్తడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులు అంగన్వాడి కేంద్రాలను ప్రతి గ్రామంలోనూ తెరపించారు.

## మా సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను విరమించబోము -అంగన్‌వాడీలు

బెలుగుప్ప, డిసెంబర్ 15 ప్రభాతవార్త



వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

మా సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను విరమించబోమని అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్స్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం ఎదురుగా నాల్గవ రోజున అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు వేతనాలు పెంపుపై, గ్రాడ్యూటీ అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధనకై చేపట్టిన కార్యక్రమం నాల్గవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు శకుంతల మాట్లాడుతూ.. నాలుగు రోజుల నుంచి సమ్మె చేస్తుంటే కనీసం మా న్యాయమై డిమాండ్లను పరిష్కరించలేని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకని, ఇచ్చిన హామీలను మరిచిపోయాడన్నారు. మా ఉద్యోగానికి భద్రత లేకుండా మండలంలో పని చేస్తున్న వాలెంటీర్లు, ఉద్యోగస్తులను విధుల్లోకి చేరాలని వారికి ఒత్తిడి చేయడంతో అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. అందులో భాగంగా జిల్లా విద్యాధికారికి అంగన్‌వాడీ కార్యకర్తలు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ..వెంటనే విధుల్లోకి చేరాలని మీ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సత్యవతి, చంద్రకళ, యశోధమ్మ, నాగమ్మ, నాగజ్యోతి, సుధారాణి, అధిక సంఖ్యలో అంగన్‌వాడీ కార్యకర్తలు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల దీక్షకు మద్దతు తెలిపిన సామకోటి ఆదినారాయణ

పుట్టపర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త




సమావేశంలో మాట్లాడుతున్న సామకోటి ఆదినారాయణ

తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆశావర్కర్లు చేపట్టిన నిరాహార దీక్షకు సిపిఐ,సిపిఎం, జనసేన మిత్రపక్షాలతో కలిసి శ్రీసత్యసాయి జిల్లా తెదేపా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మద్దతు తెలియజేశారు. ఈ మేరకు సంఘీభావం ప్రకటిస్తూ శుక్రవారం ఆయన సభలో మాట్లాడుతూ, ఆశావర్కర్లకు కనీస వేతనం చెల్లించాలని, పనిశభారాన్ని తగ్గించాలని, ప్రభుత్వ సెలవులు, రిటైర్మెంట్, గ్రూప్ ఇన్సూరెన్స్‌లు, సంక్షేమ పథకాల అమలుతో పాటు ఆశ వర్కర్ల నియామకాల్లో రాజకీయ జోక్యం తొలగించాలని, ప్రభుత్వమే నియామకాలు జరపాలని, రిటైర్మెంట్ కాలాన్ని 62 సంవత్సరాలకు పొడిగించిన తరువాతే రిక్రూట్‌మెంట్ చేయాలని, గత 18 సంవత్సరాలుగా నిరుపేద ప్రజల ఆరోగ్య సవేలు అందిస్తున్నారని, కనుక వారి సేవలను గుర్తించి కార్మికులుగా గుర్తింపుఇవ్వాలని, ప్రభుత్వ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించకుండానే తొలగించడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, జనసేన, తెదేపా నాయకులు,వ ఆమపక్ష నాయకులు, పెద్ద సంఖ్యలో ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బోయకుండ్ల కిష్టయ్య

కొత్తచెరువు, డిసెంబర్ 15, ప్రభాతవార్త



బిసిసెల్ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన కుండ్ల కిష్టయ్య

వైఎస్ఆర్ సిపి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శిగా శ్రీసత్యసాయి జిల్లాలోని బుక్కపట్నం మండలపరిధిలో గల బిట్రకుంటపల్లి గ్రామానికి చెందిన కుండ్ల కిష్టయ్యను ఎంపిక చేశారు. ఈ మేరకు రాష్ట్ర బిసిసెల్ అధ్యక్షులు జంగా కృష్ణమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కిష్టయ్య మాట్లాడుతూ, తనకు తగిన గుర్తించి ఇచ్చి రాష్ట్ర స్థాయి పదవి కేటాయించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తన ఎంపికకు సహకరించిన ఉమ్మడి జిల్లాల ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వైఎస్ఆర్‌సిపి నాయకులందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. మరింత బాధ్యతగా పని చేస్తూ వచ్చే 2024 ఎన్నికల్లో పార్టీని తిరిగిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలంటూ యుటిఎఫ్ ధర్నా

పుట్టపర్తిరూరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు

ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు ఉపాధ్యాయులు కలెక్టరేట్ ముందు సాయంత్రం నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న యుటిఎప్ జిల్లా అధ్యక్షులు పి.జయంద్రారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్‌లు మాట్లాడుతూ, మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించాలని, మెడికల్ రీఎంబర్స్‌మెంట్, సమస్యలను పరిష్కరించాలని, నూతనంగా అప్‌గ్రేడ్‌అయిన ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేయాలని, పాఠశాలల్లో బోధనేతరసిబ్బందిని నియమించాలని, మున్సిపల్‌పాఠశాలల భవనాయలకు విద్యుత్‌చార్జీలు చెల్లించాలని, డిమాండ్‌చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే దశల వారీగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా డిఆర్‌ఓ కొండయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎప్ జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, కార్యదర్శులు శివశంకర్, నరేష్‌కుమార్, లక్ష్మినారాయణ, ఆడిట్ రామకృష్ణనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిల నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన చిలకం మధుసూదనరెడ్డి

ధర్మవరం,డిసెంబర్ 15,ప్రభాతవార్త:



దీక్షకు సంఘీబావం తెలిపిన జనసేన నాయకులు

ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు అంగన్వాడి టీచర్లకు ఇచ్చినటువంటి హామిలను నురవేర్చకుండా తప్పుడు వాగ్ధనాలతో మోసం చేశారని వారికి రనీస వేతనం 26 వేల రూపాచలుగా ప్రకటించాలి, అలాగే గతంలో పక్క రాష్ట్రం కంటే వెయ్యి రూపాచలు అదనంగా ఇస్తానని అబద్దపు మాయమాటలు చెప్పి మోసం చేసి గద్దె ఎక్కిన ఈ ప్రభుత్వం వీటిని అమలు చేయక పోవడం అన్యామని అలాగే గ్రాట్యుటీ కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేసి అంగన్వాడి టీచర్లకు మరియు ఆయాలకు జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని జనసేన, టిడిపి పార్టీలు అధికారంలోకి రాగానే వీరికున్న ఈ ప్రధాన సమస్యలన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలు చేసే విధంగా కృషి చేస్తామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా రైతు సంఘం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, సిఐటియు నాయకులు రమణ, సుధాకర్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## నాసిక్ కంపినిలో ప్రమాదవ శాత్తు కూలి మృతి

### - కేసు నమోదు చేసిన పోలీసులు

గోరంట్ల,డిసెంబర్ 15, ప్రభాతవార్త:



మృతి చెందిన కూలి

మండల పరిధిలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాసిక్ కంపినిలో విధులు నిర్వహిస్తున్న అలంగిర్ షేక్ (26) అను సివిల్ లేబర్‌గా విధులు నిర్వహిస్తూ శుక్రవారం మృతి చెందాడని సిఐ సుబ్బరాయుడు తెలిపారు. సిఐ తెలిపిన వివరాల మేరకు వెస్ట్ బెంగాల్ రాష్ట్రం ముసిరాబాద్ పటిక బరి గ్రామానికి చెందిన అలంగర్ షేక్ గత ఐదు నెలల నుండి నాసిక్ కంపెనీలో సివిల్ లేబర్‌గా విధులు నిర్వహిస్తున్నారని, విధులలో భాగంగా శుక్రవారం భవంతిలో మూడవ అంతస్తులో విధులు నిర్వహిస్తు పై నుండి కింద పడడంతో బారిగా గాయాలు కాగా అక్కడ విధులు నిర్వహిస్తున్న వారు వెంటనే హిందూపురం ప్రభుత్వ అస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించగా, వరుసకు అన్న అయిన రఫిక్ షేక్ స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా సిఐ సుబ్బరాయుడు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

